ఈనాడు
epaper.eenadu.net

# మెట్రో రాయితీల గడువు పొడిగింపు



ఈనాడు, హైదరాబాద్: ఉగాది సందర్భంగా ప్రయాణికులకు రాయితీ కార్డుల గడువును పొడగిస్తున్నట్లు మెట్రో ప్రకటించింది. సూపర్ సేవర్ హాలిడే కార్డు, మెట్రో స్టూడెంట్ పాస్, సూపర్ ఆఫ్ పీక్ అవర్ ఆఫర్లను మరో 6 నెలల పాటు పొడిగిస్తున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ ఆఫర్ల గడువు మార్చి 31తో ముగిసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఉగాది పండగను పురస్కరించుకొని తాజాగా వాటిని మళ్లీ పొడిగిస్తున్నట్లు హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి వెల్లడించారు. సూపర్ సేవర్ మెట్రో హాలిడే కార్డు సెలవు రోజుల్లో రూ.59 కే ప్రయాణ సదుపాయం కల్పిస్తుండగా.. సూపర్ ఆఫ్ పీక్‌అవర్ కార్డు రద్దీ లేని సమయాల్లో 10 శాతం రాయితీ ఇస్తోంది. వీటితో పాటు స్టూడెంట్ పాస్‌లపై రాయితీ అందుబాటులో ఉంది. వీరు 20 ట్రిప్పుల పాస్‌లు కొంటే 30 ట్రిప్పుల వరకు ప్రయాణించే సదుపాయం కల్పిస్తున్నారు.

Date : 09/04/2024 EditionName : GREATER HYDERABAD PageNo :